
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



5
జనగామ
ఆదివారం 4 ఆగస్టు 2024

'తపాలా సేవలను వినియోగించుకోవాలి'

బచ్చన్నపేట, ఆగస్టు 3: ప్రజలు తపాల సేవలను వినియోగించుకోవాలని వెస్ట్ సబ్‌డివిజన్ ఏఎస్పీ మదన్‌మోహన్ కోరారు. శనివారం చిన్నరామన్‌చర్ల గ్రామంలో ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. చిన్న మొత్తాల పొదుపు పథకాలైన ఎస్‌బీ, ఆర్‌డీ, ఎస్ఎస్ఏ, కేవీపీ, ఎన్ఎస్‌సీ, ఎంఐసీ, పీపీఎఫ్, ఐపీపీబీలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రూ.550 చెల్లిస్తే రూ.10 లక్షలు, రూ.750 చెల్లిస్తే రూ.15 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. 18 నుంచి 65 ఏళ్ల వయస్సు వారు అర్హులన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భానుచందర్, ఎస్‌పీఎం భాస్కర్, ఎంవోలు మలారెడ్డి, భిక్షపతి, బీపీఎంలు మానస, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగయ్య పాల్గొన్నారు.

నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవం



స్నేహమంటే ఇదేరా..

- చెరిగిపోని మధుర జ్ఞాపకం
- ఎన్నటికీ వీడని బంధం

ప్రపంచంలో ధనం, సంపద లేనివాళ్లు ఉండొచ్చు కానీ స్నేహితులు లేనివారు ఉండరు. బాల్యం మొదలు వృద్ధాప్యం వరకు ఆయా దశల్లో అనేక మంది స్నేహితులవుతుంటారు. మన చుట్టు పక్కల ప్రాంతాలు, స్కూలు, కాలేజీ, పని చేసే ప్రదేశాలు.. ఇలా ప్రతీ చోట ఎందరో పరిచయమవుతుంటారు. కానీ వారిలో కొందరు మాత్రమే మిత్రులవుతారు. వీరిలో ఇంకొందరు చిరకాల స్నేహితులుగా మిగులుతారు. ఆప్త మిత్రులుగా వెంట నిలుస్తారు. మన గమ్యానికి దిక్సూచిగా నిలుస్తూ కష్టాల కడలిలో వెన్నంటి ఉంటారు. అందుకే స్నేహితుడు అంటే ఒక భరోసా.. ఒక నమ్మకం.. ఒక ఆలంబన.. ఒక స్ఫూర్తి ప్రదాత కూడా. అంతే కాదు కన్నవారితో, కట్టుకున్నవారితో, తోడబుట్టినవారితో సైతం చెప్పులేని విషయాలను కూడా స్నేహితులతో చెప్పుకోగలుతామంటే స్నేహం గొప్పతనం అది. ఎంతో అందమైన.. అపురూపమైన.. విలువైన స్నేహాన్ని పొందడం ఓ అదృష్టంగా చెబుతుంటారు. స్నేహానికి హద్దులు లేవు. పరిమితులు అంతకన్నా లేవు. వయోబేధం లేదు. ఆస్తి, అంతస్థు, హోదా, అధికారం ఇవేవీ అడ్డు కావు. మంచి స్నేహితుడు తోడుగా ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదన్నది జగమెరిగిన సత్యం.

- హనుమకొండ, ఆంధ్రజ్యోతి

వివరాలు : 7లో..

ఆంధ్రజ్యోతి సందర్భం



ఎస్సీ వర్గీకరణ తీర్పు చరిత్రాత్మకం

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

జనగామ రూరల్, ఆగస్టు 3: ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆయన మాట్లాడుతూ 1994లో ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ప్రారంభమైందని, నాటి నుంచి నేటి వరకు తాను ఉద్యమంలో పాల్గొంటూ సహకారం అందించానని అన్నారు. రాజకీయంగా విమర్శలు సైతం ఎదుర్కొన్నానన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధమైందని, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి ఉందని అన్నారు. 3 దశాబ్దాల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన అన్ని ప్రభుత్వాలు వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానాలు చేశాయని గుర్తు చేశారు. 2004లో సుప్రీంకోర్టులో పిటిషన్ చేస్తే ఎస్సీ వర్గీకరణ చేసే అవకాశం లేదని కొట్టివేశారని, కాని, ఉషా మేదర కమిషన్ వర్గీకరణ న్యాయబద్ధమేనని, రాజ్యాంగ సవరణ ద్వారా చేయాలని కోరుతూ నివేదిక అందించిందని అన్నారు. అయినా ఇప్పటివరకు కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు వర్గీకరణపై దృష్టి సారించలేదన్నారు. అన్ని వర్గాలు, రాజకీయ పార్టీల సహకారంతో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామన్నారు. షెడ్యూల్ కులాలకు సంబంధించి 15శాతం ఉన్న రిజర్వేషన్లు 18 శాతానికి పెంచేందుకు జరిగే పోరాటంలో తాను ముందున్నానన్నారు. ఉద్యమానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమంలో కొంతమంది బిడ్డలు అమరులయ్యారని, వారికి ఘననివాళులర్పిస్తున్నానని అన్నారు. తాను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడే వర్గీకరణకు చట్టబద్ధత లభించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సీఎంగా అధికారంలోకి వచ్చాక వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారని అన్నారు. సీనియర్ మోస్ట్ అడ్వకేటుతో రాష్ట్ర ప్రభుత్వ వాదన వినిపించామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలంగా ఉండడంతో అట్టడుగు స్థాయి వర్గాలకు రాజ్యాంగఫలాలు అందించాలనే ఉద్దేశంతోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. అన్ని వర్గాలు, అన్ని రాజకీయ పార్టీల సహకారంతో మాదిగ, మాదిగ ఉపకులాల పోరాటం ఫలించిందన్నారు. దళిత జాతి సమగ్ర అభివృద్ధి కోసం కలిసి ముందుకు నడుద్దామన్నారు. సమావేశంలో గుడి వంశీధర్‌రెడ్డి, నాగేందర్, బొల్లం అజయ్, మారుజోడు రాంబాబు, దిలీప్‌రెడ్డి, లింగాల జగదీశ్వర్‌రెడ్డి, దూసరి గణపతి, బోయిని రాజు, తీగల సిద్దుగౌడ్, పోరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆరుట్ల దశమంత్ రెడ్డి

రఘునాథపల్లి, ఆగస్టు 3: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే పంచాయతీ, పరిషత్ ఎన్నికలలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని బీజేపీ సత్తా చాటాలన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కావటి ముత్యాలు, నాయకులు శివరాజ్ యాదవ్, వల్లాల ఉపేందర్, మంద వెంకటేషం యాదవ్, నర్సింహారెడ్డి, రంజిత్, తిరుమల్, అఖిల్, రాజు, భాస్కర్, గణేష్, నిఖిల్, నవీన్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు





గణపురం మండలం గాంధీనగర్ గుట్టపై మొక్క నాటుతున్న మంత్రులు

- ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుతో యువతకు ఉపాధి
- భూపాలపల్లి జిల్లాలో రెండు బ్యారేజీలున్నా ఎకరానికి కూడా నీరివ్వలేదు..
- నెలాఖరులోపు రుణ మాఫీ ప్రక్రియ పూర్తి
- ఇచ్చిన ప్రతీ వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపనలో మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, సీతక్క

గణపురం, ఆగస్టు 3: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ధనసరి సీతక్క పేర్కొన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని గాంధీనగర్ గుట్టల వద్ద ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎంపీ కడియం కావ్య, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలతో కలిసి తొలుత వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.

అనంతరం ఇండిస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేసి బహిరంగ సభలో మాట్లాడారు. జిల్లాలో ఇండస్ట్రీయల్ పార్కుతో అభివృద్ధి మరింత జరిగి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. సుమారు 60 ఎకరాల్లో ఈ పార్క్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ప్రజల దీవెనలతోనే ఇందిరమ్మ రాజ్యం వచ్చింది: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



రాష్ట్ర ప్రజల దీవెనలతోనే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లాలో పేదోడి ఆలోచనలకు అనుగుణంగా ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు కానుందన్నారు. రైతులను రాజుగా చేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలను తూచా తప్పకుండా రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు ఇన్సూరెన్స్, విత్తనాల సబ్సిడీలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో సీఎం కేసీఆర్ ఏ వేదిక ఎక్కినా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం గురించి చెప్పారని, సొంత నియోజకవర్గంలో నిర్మించిన ఇళ్లను పేపర్లలో ఫొటోలు వేయించుకుని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడిగారన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ 1.50 లక్షల ఇళ్లు మాత్రమే నిరిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 4.50 లక్షల ఇళ్లు నిర్మించబోతుందని పేర్కొన్నారు. కేంద్రం రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో తెలంగాణ పేరు కూడా ఎత్తకుండా తొండాట ఆడుతుందన్నారు. ఈ నెలాఖరు లోపు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

ప్రతీ వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



ప్రజలకు ఇచ్చిన ప్రతీ వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కొక్కటి అమలు చేస్తున్నామన్నారు. భూపాలపల్లి జిల్లాలో మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు ఉన్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా నీరివ్వలేదన్నారు. అశాస్త్రీయంగా బ్యారేజీలు నిర్మించగా అవి కుంగిపోతే కాంగ్రెస్ కుట్ర చేసిందని అనడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ కుట్రచేసే ఉంటే అక్కడ పునాదే పడేది కాదని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో 63కోట్ల ప్రయాణాలు జరిగాయని తెలిపారు.

మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తాం అంటే ప్రతిపక్షాలు నవ్వారని, ఈ రోజు కోటి మంది స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్పి మహిళలను లక్షాధికారులుగా చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలను కూడా పెంచుతామని, ఐటీ అధిపతులతో మాట్లాడి ఐటీ కంపెనీలు కూడా తీసుకువస్తామన్నారు. ధరణిని ప్రక్షాళన చేసి ప్రజలను అధికారులు, నాయకుల చుట్టూ తిరగకుండా చేస్తామన్నారు.

పదేళ్లలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు : మంత్రి సీతక్క



బీఆర్ఎస్ ఉద్యోగాల నినాదంతో తెలంగాణ ఉద్యమం చేశామని చెప్పి.. రాష్ట్రం, ప్రభుత్వం వచ్చాక పదేళ్లలో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని మంత్రి సీతక్క విమర్శించారు. ఉపాధి అవకాశాల వేటలో చాలా మంది పట్టణాల బాట పడుతున్నారని, ఇలా గ్రామీణ ప్రాంతాల్లో ఇండస్ట్రీయల్ పార్క్‌లు ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. ములుగులో కూడా నేషనల్ హైవేకు దగ్గరలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రుణమాఫీ జరిగిందని, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు. అధికారం పోయిందనే అక్కసుతో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని, అనేక హామీలు ఇచ్చి ప్రజలను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.

స్కిల్ ఇండియా పేరుతో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించామన్నారు. ఇటీవల జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేకనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంటుందని ఆకాక్షించారు.

కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలజగ్గారెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.

బాధ్యత గలవారే సాయం చేస్తారు

మరో జ్యోతిబాపూలే గంటా రవీందర్

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



పాలకుర్తిలో మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న

పాలకుర్తి, ఆగస్టు 3: సమాజం పట్ల బాధ్యత గల వ్యక్తులే సాయం చేస్తారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో 47 డ్యూయల్ డెస్కులు అందించడంతో పాటు జిల్లాలో టెన్త్, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన

మిగతా 8వ పేజీలో...

ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా అధికారులకు సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశాలు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు

జనగామ రూరల్, ఆగస్టు 3: ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టిన చర్యలపై శనివారం హైద్రాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ ధరణి సమస్యలు పరిష్కరించేందుకు రూపొందించిన నూతన ఆర్‌వోఆర్ ముసాయిదా బిల్లు 2024పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు ఆన్‌లైన్‌లో సీసీఎల్ఏ డాట్ తెలంగాణ డాట్ గవ్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌ను అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు ముసాయిదా బిల్లుపై ప్రజలెవరైనా అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బచ్చన్నపేట, లింగాలఘణపురం, రఘునాథపల్లి, చిలుపూరు, పాలకుర్తి మండలాలలో ధరణి సమస్యలు అధికంగా ఉన్నాయని, సమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం మండల స్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తహసీల్దార్, ఆర్‌డీవోల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను 10 రోజులలో పరిష్కరిస్తామన్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి వీడియో కాన్ఫరెన్స్ ...

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పురపాలక పరిపాలన

మిగతా 8వ పేజీలో...

భారీ స్థాయిలో గంజాయి పట్టివేత

ఇద్దరు అరెస్టు, పరారీలో ముగ్గురు

వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైం, ఆగస్టు 3: వరంగల్ కమిషనరేట్ పరిధిలో భారీ స్థాయిలో గంజాయిని టాస్క్‌ఫోర్స్, నర్సంపేట పోలీసులు శనివారం పట్టుకున్నారు. గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకుని రూ.64లక్షల విలువైన 256 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం హనుమకొండలోని కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలు వెల్లడించారు. గంజాయి స్మగ్లింగ్ జరుగుతున్నట్లు పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్, నర్సంపేట పోలీసులు నర్సంపేట సమీపంలోని కమలాపూర్ క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. అటుగా కారులో వస్తున్న ఐదుగురు వ్యక్తులు పోలీసులను గమనించి తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు ఆయన అన్నారు. వారిని అడ్డగించిన పోలీసులు పట్టుకునే ప్రయత్నం చేయగా భూపాలపల్లికి చెందిన బానోత్ బాబు కుమారస్వామి, నస్కురి కుమారస్వామి పట్టుబడగా మహబూబాబాద్‌కు చెందిన జలేందర్, భూపాలపల్లికి చెందిన అంగోతు రాజేందర్, తూర్పుగోదావరికి చెందిన ముకుంద్ పరారైనట్లు కమిషనర్ తెలిపారు. ఇద్దరిని అరెస్టు చేసి గంజాయితో పాటు కారు, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టుబడిన ఇద్దరు నిందితులు డ్రైవర్ వృత్తి చేస్తూ పరారైన ముగ్గురితో కలిసి ఆంధ్రాలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేవారని ఆయన తెలిపారు. ఇదే క్రమంలో 256 కిలోల గంజాయి ఆంధ్రాలో గంజాయి కొనుగోలు చేసి 128 ప్యాకెట్లు చేసి కారులో తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన వివరించారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో యువకుడి అరెస్టు

స్టేషన్‌ఘన్‌పూర్ : గంజాయి తరలిస్తున్న వ్యక్తిని స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వివరాలను జనగామ డీసీపీ బి.రాజమహేంద్ర నాయక్ శనివారం ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రలోని థానే జిల్లా, బద్‌లాపూర్ పరిధిలోని కథోడ్‌వాడీకి చెందిన మనోహర్ భగవాన్ సేవర్ అనే యువకుడు జల్సాల కోసం గంజాయి విక్రయాన్ని వ్యాపారంగా చేసుకున్నాడని, అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తుని పట్టణానికి చెందిన సుమన్ అనే వ్యక్తి వద్ద నుంచి రూ.1,77,500 విలువచేసే 7.1కిలోల గంజాయిని కొనుగోలు చేసి విజయవాడ మీదుగా రైలులో ఆగస్టు 1వ తేదీన కాజీపేటకు చేరుకున్నాడని అన్నారు. అక్కడ గంజాయి విక్రయించే ప్రయత్నం చేయగా ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో 2వ తేదీన సికింద్రాబాద్ వెళ్లే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడని, రైలులో జీఆర్పీఎఫ్ పోలీసులు కనబడడంతో భయంతో ఘన్‌పూర్ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం మధ్యాహ్నం రైలు దిగాడని, అప్పటికే అక్కడ వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి పరుగెత్తే ప్రయత్నం చేశాడని అన్నారు. పోలీసులు పట్టుకొని తనిఖీ చేయగా 7.1 కిలోగ్రాముల గంజాయి లభించిందని, నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని అన్నారు. ఈ సందర్భంగా గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ ముస్క రాజు, ఎస్సై వినయ్ కుమార్, సిబ్బంది నరేష్, గౌసపాషా, మారుతి, శ్రీనివాస్, రాజు, ఐటీసెల్ వరంగల్ అధికారి ఎమ్డీ సల్మాన్‌పాషాలను డీసీపీ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

శాతవాహన, గోల్కొండ రైళ్ల బంద్

పద్మావతి, చార్మినార్, సింహపురి రైళ్ల దారి మళ్లింపు

గిర్మాజీపేట, ఆగస్టు 3: విజయవాడ రైల్వేస్టేషన్- విజయవాడ న్యూ పశ్చిమ క్యాబిన్ మధ్య జరుగుతున్న మూడో లైన్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే ఈనెల 5 నుంచి 10వ తేదీ వరకు కొన్ని రైళ్లను రద్దు చేసింది. అలాగే శుక్రవారం నుంచి మరికొన్ని రైళ్లను వరంగల్ రాకుండా దారి మళ్లించింది. ప్రతీరోజు సికిందరాబాద్- వరంగల్- గుంటూరు మధ్య రాకపోకలు సాగిస్తున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్- వరంగల్- విజయవాడ మధ్య రాకపోకలు సాగిస్తున్న శాతవాహన ఎక్స్‌ప్రెస్, డోర్నకల్- విజయవాడ రైల్వేసేషన్ మధ్య రాకపోకలు సాగిస్తున్న డోర్నకల్- విజయవాడ పుష్‌పుల్ రైళ్లను పూర్తిగా రద్దు చేశారు. రైళ్ల రద్దు, దారి మళ్లింపు దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులు తమ ప్రయాణాలను కొనసాగించి రైల్వేకు సహకరించాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది.

పలు రైళ్ల దారిమళ్లింపు

సికింద్రాబాద్ నుంచి వరంగల్ మీదుగా తిరుపతి, గుడూరు, చెన్నై సెంట్రల్ మధ్య రాకపోకలు సాగిస్తున్న కృష్ణా ఎక్స్‌ప్రెస్, పద్మావతి, సింహపూరి, చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వరంగల్‌కు రాకుండా దారి మళ్లించారు. ప్రస్తుతం పంగిడిపెల్లి -కాజీపేట, వరంగల్-విజయవాడ-తెనాలి మీదుగా నడుస్తున్న ఈ రైళ్లను పంగిడిపల్లి- గుంటూరు- తెనాలి మీదుగా దారి మళ్లించారు. దీంతో కృష్ణా ఎక్స్‌ప్రెస్, పద్మావతి, సింహపురి, చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈనెల 10వ తేదీ వరకు వరంగల్‌కు రావని దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

శ్రావణ మాసంలో అదనపు బస్సులు

రీజినల్ మేనేజర్ డి.విజయభాను

బాలసముద్రం, ఆగస్టు3: వచ్చే శ్రావణ మాసంలో ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బస్సులను నడపనున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగసు 5వ తేదీ నుంచి శ్రావణమాసం ప్రారంభమవుతున్నందున ఈ మాసంలో ఎక్కువ సంఖ్యలో శుభకార్యములు, వివాహముహూర్తములు ఉండడంతో ప్రయాణికులకోసం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అద్దె బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ రీజియన్‌లోని 9 డిపోల ద్వారా రాజధాని, సూపర్‌లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, ఏసీ, నాన్‌ఏసీ బస్సులు కోసం ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని అన్నారు. హనుమకొండ-9949857692, 9959226049, వరంగల్-1- 7382855793, 9959226047, వరంగల్-2-7382856145, 9959226048, జనగామ 7382852818, 9959226050, పరకాల 9705479088, 9959226051,భూపాలపల్లి 8978704061, 9959226707, నర్సంపేట 7382854074, 9959226052, మహబూబాబాద్ 9948214622, 9959226054, తొర్రూరు 7382855078, 9959226053 నెంబర్లలో అద్దె బస్సులు కోసం సంప్రదించాలని రీజినల్ మేనేజర్ తెలిపారు.

ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఏ/సి - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

SUPER HIT నేడే చూడండి



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00

ALL TIME CLASSIC MOVIE

ADVANCE BOOKINGS OPENS TODAY



సుదర్శన్ 35ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల

HIGHLY ACCLAIMED SUPER HIT

CULT CLASSIC MOVIE NOW IN TELUGU

విజయ్ సేతుపతి, సమంత, పుష్ప ఫేమ్ ఫహిద్ ఫాసిల్, రమ్యకృష్ణ, మిస్కిన్ నటించిన బారీ చిత్రం



LACHHURAM PRODUCTIONS 9848028739

A VERY RELEVANT LOVE STORY IN TODAYS TIMES



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

శాంతి 70ఎంఎం - నారాయణగూడ 2.00,9.00

SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

super hit నేడే చూడండి



సప్తగిరి 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్


EXCELLENT FILM BEAUTIFUL AND MEANINGFUL STORY MUST WATCH



మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 2.30,9.45

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



PVR INOX PICTURES RELEASE: 9963883444



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 11.30,2.30

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15

శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సాయిపూజా థియేటర్ - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

శాన్వి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00

శ్రీశ్రీపు 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SURAKSH ENTERTAINMENT MEDIA 9133164555

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ -11.00, 2.00, 6.00, 9.00

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ట్రెండ్ మారినా.. ఫ్రెండ్ మారడు..



తరాలు మారినా చెరగని జ్ఞాపకం

నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవం

హనుమకొండ (ఆంధ్రజ్యోతి)/లింగాలఘణపురం, ఆగస్టు 3: నిక్కరు నుంచి జీన్స్ ప్యాంట్‌కి ఎదిగినా.. కాన్వెంట్ నుంచి కాలేజీకి మారినా.. పెన్సిల్ నుంచి పెన్‌డ్రైవ్ దాకా వచ్చినా.. నోట్‌బుక్ నుంచి ఫేస్‌బుక్‌కు ఎదిగినా.. ట్రెండ్ మారినా ఫ్రెండ్ మాత్రం మారనే మారడు.. ల్యాండ్ లైన్ నుంచి స్మార్ట్‌ఫోన్‌కు వచ్చినా మాటల్లో చిలిపితనం మారదు.. మొట్టికాయ నుంచి గట్టిపంచ్‌లోకి మారినా నొప్పిలేని తియ్యందనమే ఒక అందమైన ఫ్రెండ్‌షిప్.. టెక్నాలజీ పెరిగినా.. ట్రెండ్ మారినా ఫ్రెండ్‌లోని స్పెల్లింగ్ మారదు.. స్నేహంలోని ఫీలింగ్ అంత కంటే మారదు. ఏ సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల నుంచి నేటి వరకు అదే 'సోపతి' కొనసాగు తోంది. కుల, మత బేధం అంతకన్నా ఎరుగనిది.. బంధుత్వం కన్నా గొప్పది స్నేహమొక్కటే. అనునిత్యం మనల్ని ప్రోత్సహిస్తూ ఆనంద డోలికల్లో ముంచేస్తూ దుఃఖాల ఎడబాటుతో సన్మార్గంలో నడిపించేవాడే నిజమైన స్నేహితుడు. ఫ్రెండ్ షిప్‌డే నాడు ఒకరినొకరు బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం, శుభాకాంక్షలు తెలుపుకోవడం కొన్నేళ్ల నుంచి ఆనవాయితీగా వస్తోంది. మార్కెట్‌లో పలు రకాల గ్రీటింగ్ కార్డులు, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు లభ్యమవుతున్నాయి. ఒకప్పుడు న్యూ ఇయర్, ఫ్రెండ్‌షిప్ వాలైన్‌టైన్‌డేకు గ్రీటింగ్స్‌కు స్వయంగా ఇచ్చిపుచ్చుకునేవారు. కానీ ఇప్పుడు కాలం మారింది.. ఆధునిక సొబగులు అరచేతిలో ప్రత్యక్షమవుతున్నాయి. సోషల్‌మీడియా దూరతీరాల్లో ఉన్న స్నేహాలను ఒక్కటి చేస్తోంది.

సోషల్ మీడియాతో చేరువవుతున్న స్నేహం

ఒకప్పుడు పాఠశాలను.. కళాశాలను విడిచిన స్నేహం మళ్లీ ఎప్పుడు ఎక్కడ కలుస్తుందో చెప్పలేకుండా ఉండేది.. పండుగలకో పబ్బాలకో సొంతూరికి వస్తే తప్ప చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం కష్టసాధ్యంగా ఉండేది. వర్తమాన సాంకేతిక యుగం ఆధునిక ప్రపంచాన్ని అడుగడుగునా శాసిస్తోంది. అంతేకాదు.. ఎల్లలు దాటిన స్నేహాన్ని దగ్గర చేస్తుంది. సోషల్‌మీడియా పేరిట అల్లంత దూరాన ఉన్న బాల్యస్నేహితుడి ఆత్మీయ పరిమళాలు స్మార్ట్ ఫోన్‌ద్వారా దగ్గర అవుతున్నాయి.

ఆపదలో భరోసా.. ఆత్మీయతకు చిరునామా..

ఆపదలో ఉన్నవాడికి భరోసా.. ఆత్మీయతకు చిరునామా కలిగినవాడే అసలైన స్నేహితుడు.. అవసరం కోసం దగ్గరకు వచ్చి అవసరం తీరాక అడ్రస్ లేకుండా పోయేవాడు స్నేహితుడు కానే కాడు.. మిత్రుడికే కాదు.. మిత్రుడి కుటుంబ సభ్యులకైనా సరే ఆపద వస్తే తానున్నానంటూ ఆపద్బంధువులా వచ్చి ఆదుకునే స్నేహితులు ప్రతీ వ్యక్తికి కనీసం నలుగురైనా ఉంటారు. అలాంటి స్నేహితులు లేకపోవడం నిజంగా ఒక దురదృష్టకరమే.. ఆపదలో ఆదుకునే స్నేహితులే లేరనుకుంటే అది స్నేహానిది కాదు పొరపాటు.. స్నేహం చేస్తున్న వ్యక్తులది అనుకోవాలే తప్ప స్నేహాన్ని నిందించాల్సిన పనిలేదు. తాళికట్టిన భార్యకు సైతం చెప్పుకోలేని రహస్యాలను ఆత్మీయ స్నేహితులతో పంచుకొని బాధలను చెరిపేసుకుంటారు. అదీ స్నేహబంధానికి ఉన్న గొప్పతనం.

భిన్నతేదీల్లో స్నేహితుల దినోత్సవం

స్నేహితుల దినోత్సవానికి భిన్న తేదీలు ఉన్నాయి. హాల్‌మార్క్ కార్డ్‌ల వ్యవస్థాపకుడు జాయిస్ హాల్ 1919లో స్థాపించిన ఫ్రెండ్‌షిప్ డే వివిధ దేశాల్లో వేరు వేరు తేదీల్లో జరుపుకొంటున్నారు. 2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30ని ఫ్రెండ్‌షిప్ డేగా గుర్తించింది. అయితే ప్రజలు, దేశాలు, సంస్కృతులు, వ్యక్తుల మధ్య స్నేహం శాంతి ప్రయత్నాలను ప్రేరేపిస్తుందన్న భావనతో యూఎన్ జనరల్ అసెంబ్లీ 2011లో అంతర్జాతీయ స్నేహ దినోత్సవాన్ని ప్రకటించింది. అయితే మెక్సికో, ఈక్వెడార్ లాంటి పలు దేశాలు ఫిబ్రవరి 14న స్నేహ దినోత్సవాన్ని జరుపుకుంటుండగా సింగపూర్‌లో ప్రజలు ఏప్రిల్ మూడో వారంలో స్నేహ దినోత్సవాన్ని పాటిస్తారు. ఇక మనదేశం సహా అనేక దేశాల్లో ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వేర్వేరు తేదీల్లో స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నా స్నేహం గొప్పతనం, స్నేహబంధాలను మాత్రం అందరూ ఒకేలా గౌరవిస్తారు.

మిత్రుడి కూతురు చదువుకు స్నేహితుల తోడ్పాటు



స్నేహితుడి కుమార్తెకు స్కూల్‌ఫీజు ఇస్తున్న మిత్రులు (ఫైల్)

కేసముద్రం: కేసముద్రం మండలం వెంకటగిరికి చెందిన గాండ్లఅశోక్ 2018లో అనారోగ్యంతో మృతి చెందాడు. అంతకు ముందే అశోక్ భార్య మృతి చెందడంతో వారి కూతురు శివాని తల్లిదండ్రులు లేక నర్సంపేటలోని అమ్మమ్మ ఇంటి వద్ద ప్రైవేటు పాఠశాలలో చదువుతోంది. 1996-97లో అశోక్‌తో కలిసి పదోతరగతి చదివిన స్నేహితులు ఆయన కూతురు శివాని చదువు బాధ్యతను తీసుకున్నారు. అశోక్ మృతి చెందిన నాటి నుంచి ఐదేళ్లుగా ఏటా ఆమె విద్యకు అయ్యే పూర్తి ఖర్చును వారే భరిస్తున్నారు. ఈ ఏడాది కూడా రూ.45వేలను చెల్లించారు. ఐదేళ్లుగా స్నేహితుని కుమార్తె చదువుకోసం సహకరిస్తున్న ఈ మిత్రులను పలువురు అభినందిస్తున్నారు. అంతేకాకుండా 2018లో అశోక్ ఇద్దరు కూతుళ్లకు రూ.లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.

స్నేహితుడు అనారోగ్యం పాలైతే రూ.50వేలు



అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి రూ. 50వేలు అందజేస్తున్న బాల్యమిత్రులు

లింగాలఘణపురం మండలం నవాబుపేట జడ్పీహైస్కూల్ 2002-03 బ్యాచ్‌కు చెందిన పటేల్‌గూడెం యువకుడు వెంకటేశ్ అనారోగ్యం పాలుకావడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండగా బాల్య స్నేహితులు అంతా కలిసి రూ.50వేల ఆర్థిక సాయం అందించి తామున్నామంటూ భరోసాగా నిలిచారు. స్నేహబంధాలకు ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే.. ఇంకా అనేకంగా స్నేహితులకు అండగా నిలుస్తూ స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం అంటూ నిరూపిస్తున్నారు.

బాల్యస్నేహితులను మరిచిపోవద్దు

వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను



బాలసముద్రం: బాల్యస్నేహితులను ఎవరూ మరిచిపోవద్దు. మేము ఇప్పటికీ ఫోన్ చేసి చిన్ననాటి విషయాలను మాట్లాడుకుంటాం. స్నేహితులతో మాట్లాడితే మనసు ఎంతో తేలికగా ఉంటుంది. కుటుంబ సభ్యులు, బంధువులతో కంటే స్నేహితులతోనే అన్ని విషయాలు మాట్లాడుకుంటాం. ఉద్యోగాలలో స్థిరపడిన స్కూల్, కాలేజీ ఫ్రెండ్స్‌తో వారానికోసారి కలిసి సరదాగా మాట్లాడుకుంటాం. నేను రీజినల్ మేనేజర్‌గా, నాఫ్రెండ్ కండక్టర్‌గా ఒకే దగ్గర పని చేస్తున్నాం. మామధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు ఉండవు. బాల్య స్నేహితులతో కలిసి ఈమధ్యనే పూర్వవిద్యార్థుల సమావేశంలో కలిసి పాత రోజులు గుర్తు చేసుకున్నాం.

కల్మషం లేనిది స్నేహబంధం

ఎం.జితేందర్‌రెడ్డి, ఎస్‌బీ ఏసీపీ



వరంగల్ క్రైం : కల్మషం, లాభాపేక్ష లేనిది కేవలం స్నేహబంధం మాత్రమే. మంచి స్నేహితులున్నవారు ఉన్నతస్థితికి ఎదుగుతారు. మన కష్టసుఖాల్లో స్నేహితులు పాలుపంచుకుంటారు. కుటుంబసభ్యులకు చెప్పుకోలేని విషయాలను స్నేహితులతో పంచుకుంటాం. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా ఈర్ష్య పడకుండా ప్రోత్సహించేవారు స్నేహితులు. నా కష్ట సుఖాలను స్నేహితులతో, వారి కష్టసుఖాలు నాతో పంచుకుంటాం. సమయం దొరికినప్పుడల్లా మాట్లాడుతుంటాం. వీలున్నప్పుడు కలుసుకుంటాం.

మా స్నేహితులకు సేవాభావం ఎక్కువ

డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి, ప్రముఖ యూరాలజిస్టు



వరంగల్ మెడికల్: మా చిన్ననాటి స్నేహితులందరికీ సేవా భావం ఎక్కువ. ప్రజలకు ఏదో చేయాలనే తపన ఉండేది. పేదల కోసం ఆస్పత్రి పెట్టి సహాయం చేయాలనే కోరిక ఉంది. అందుకోసమే గ్లోబల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాం. ఈ ఫౌండేషన్ ద్వారా పేదలకు న్యాయం చేయాలని అనుకుంటున్నాం.

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 45వ రోజు



శ్రీనివాస 70ఎంఎం - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
సీతారామ 70- ఇల్లందు | శ్రీనివాస 70ఎంఎం - కడ్తల్ | బృందావన్ 70 - ఆర్మూర్
PARAM JYOTHI FILMS 9848028739

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 6వ వారం
తగ్గించబడిన ధరలతో కల్కి చిత్రాన్ని చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్: 90/-.70/-. 50/-, టికెట్ రేట్స్: మల్టీప్లెక్స్: 110/-. 150/-.
ఏ.ఎం.బి.150/-, ఏషియన్ సత్యం - 150/-.



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 | భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,6.00 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15pm | జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
తార్నాక కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 2.15,9.15 | కృష్ణ 70 - కాటేదాన్ 6.00pm | వర్తకి 70ఎంఎం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.00,8.15 | ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15pm(3D)
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.10,4.05,10.25 | గలేరియా - పంజాగుట్ట 10.40pm(3D)
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,4.30,7.15 | ఐకాన్ - హైటెక్‌సిటీ 1.00pm(3D)
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 12.50,7.05 | పివిఆర్ - ఎర్రమంజిల్ 7.20pm(3D)
సినీమార్క్ - ఆర్.సి.పురం 1.15,7.30,10.15 | పివిఆర్ - ముసారాంబాగ్ 4.15pm(3D)
పివి ప్లానెట్ - కొంపల్లి 1.25,7.25 | ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.10pm(3D)
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15,7.10,10.25 | అట్రియమ్ - గచ్చిబౌలి 4.00pm(3D)
ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.25 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.15,7.30 | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.25pm(3D)
ఏషియన్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30,7.30 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.50pm(3D)
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 6.15pm | సినిమాస్ - బాలానగర్ 1.40pm
షా షహెన్‌షా - చింతల్ 6.30pm | సినిమాస్ - చందానగర్ 4.20pm
లక్ష్మీకళ - మూసాపేట్ 2.15,6.30,9.30 | సినీటౌన్ - మియాపూర్ 1.00pm(3D)
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.15,7.15,10.30 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.45pm | జీఎస్ఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.15pm
ఎం.పి మాల్ - కాచిగూడ 10.20pm | మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,7.00
జిఎస్ఎమ్ - మలేసగూడ 11.15,6.45,10.30 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.45pm
సెలెక్ట్ సత్య - కవాడిగూడ 6.55pm | స్కైమాల్ - సనత్‌నగర్ 1.00pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.00,10.30 | టివోలి - సికింద్రాబాద్ 10.00,1.20,7.25
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.00pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,4.15,7.00,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.10,7.20 | మూవీమాక్స్ - మౌలాలి 12.45,6.45(3D)
GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.30,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30PM | తార్నాక 70 - ఇసిఐఎల్ 11.00,6.00 | గణేశ్ 70 - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
రాజ్యలక్ష్మి 70 ఎసి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00 | కృష్ణ 70 - కాటేదాన్ 6.00PM | రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | గోకుల్ 70 - ఎర్రగడ్డ 11.15,2.30,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.00,8.15 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,4.30,8.15
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25,7.20,10.25 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట 11.00,4.35,10.15
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05,4.40 | సినీమార్క్ - ఆర్.సి.పురం 4.30,7.15,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.40,10.50 | పివి ప్లానెట్ - కొంపల్లి 1.30,10.25
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.55,11.00 | ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 12.00,7.40 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,10.30
గలేరియా - పంజాగుట్ట 12.00,7.50 | ఏషియన్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30,7.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 12.00,5.00 | సినిమాస్ - బాలానగర్ 1.40pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 12.00,10.50 | సినిమాస్ - చందానగర్ 4.20pm
పివిఆర్ - ముసారాంబాగ్ 12.00,10.50 | సినీటౌన్ - మియాపూర్ 1.00pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.10,7.30 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00pm
అట్రియమ్ - గచ్చిబౌలి 11.20,7.10 | జీఎస్ఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,7.30,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 12.00,10.30 | మూవీటైమ్ - అమీర్‌పేట 1.15,7.10
ఎం.పి మాల్ - కాచిగూడ 4.30,10.30 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,5.15,10.30
జిఎస్ఎమ్ - మలేసగూడ 11.00,7.30 | స్కైమాల్ - సనత్‌నగర్ 2.00,7.30
సెలెక్ట్ సత్య - కవాడిగూడ 1.30,7.50 | టివోలి - సికింద్రాబాద్ 4.40pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,7.30 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.15pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.45pm | షా షహెన్‌షా - చింతల్ 9.45pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.45pm | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.15,6.30
మంత్రామాల్ - అత్తాపూర్ 1.50pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30,7.25,10.30
సుధా - శాలిబండ 11.40am | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,4.30,7.15
GLOBAL CINEMAS RELEASE



చర్చాగోష్ఠిలో మాట్లాడుతున్న కూరపాటి వెంకటనారాయణ, డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు

హనుమకొండ, వరంగల్ జిల్లాలను

ఏకం చేయాలి

వరంగల్ మహా నగర అభివృద్ధికి మరో పోరాటం

తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

వడ్డేపల్లి, ఆగస్టు 3: హనుమకొండ, వరంగల్ జిల్లాలను ఏకం చేయాలని, వరంగల్ మహానగర అభివృద్ధికి మరో పోరాటం చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అభిప్రాయపడ్డారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్ భవన్‌లో వరంగల్ మహానగర పునర్నిర్మాణం, పరిపాలన సౌలభ్యం అభివృద్ధిపై ముప్పిడి సంపత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయనతో పాటు మాజీ మేయర్ డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు, తెలంగాణ ఉద్యమకారులు ముద్దసాని సహోదర్‌రెడ్డి, గుడిమళ్ల రవికుమార్, ఫోరం ఫర్ బెటర్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్ మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం చారిత్రక వరంగల్ జిల్లాను ఇష్టారాజ్యంగా ఆరు ముక్కలు చేసి ఆరు జిల్లాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. ఫలితంగా వరంగల్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడిపోయిందని విమర్శించారు. గత సీఎం కేసీఆర్ చారిత్రక నగరాన్ని ఆరు ముక్కలుగా విచ్ఛిన్నం చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ ఉద్యమ నాయకత్వాన్ని రాజకీయ చైతన్యాన్ని దెబ్బతీశారని పేర్కొన్నారు. గత పాలకులు చేసిన ద్రోహాన్ని ప్రస్తుత పాలకులు సమీక్షించి వరంగల్, హనుమకొండ జిల్లాలను ఏకం చేసి అభివృద్ధి చేయాలని కోరారు.

ఉత్తర తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కేంద్రమైన వరంగల్, ఉత్తర తెలంగాణకు విద్యాకేంద్రమైన హనుమకొండ, దక్షిణ భారత దేశానికి రైల్వే కేంద్రమైన త్రినగరి వరంగల్ మహా నగరాన్ని ఏకం చేయడం ద్వారానే అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. నగరమంటే పారిశ్రామిక ప్రాతినిధ్యం కలిగి ఉండాలని, పాలన సౌలభ్యం అంటే ప్రజలకు జీవన అవసరాలను మెరుగుపర్చేదిగా ఉండాలని పేర్కొన్నారు. అందుకు భిన్నంగా రాజకీయ, వ్యాపార వర్గాల మేలు కోసం జిల్లాలను ఏర్పాటు చేసి మహా నగరాన్ని విభజించారని దుయ్యబట్టారు. దక్షిణ భారత దేశాన్ని ఏలిన వరంగల్ కేంద్రాన్ని చారిత్రిక ఆనవాళ్లు లేకుండా చేయడమే కాకుండా అభివృద్ధిలో హనుమకొండ 30వ స్థానంలో ఉందని తెలిపారు. పాత జిల్లాల కేంద్రాలు అభివృద్ధి కేంద్రాలుగా ఉండేవని, కొత్త జిల్లాలతో ఆ అభివృద్ధి కుంటుపడిందని స్పష్టం చేశారు. మహానగరాలకు రావల్సిన జాతీయ స్థాయి నిధులు, సంస్థలు రాకపోవడం వల్ల వరంగల్ మహా నగర అభివృద్ధి వెనుకబడి పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఒక హైదరాబాద్ మహా నగరానికి మాత్రమే తరలిపోయి బతుకుతున్నారని అన్నారు. ఉత్తర తెలంగాణ కేంద్రమైన వరంగల్ మహా నగరాన్ని అభివృద్ధి చేస్తే రాష్ట్రంలోని సగభాగం ప్రజలకు ఉపాధి కేంద్రంగా మారుతుందని వారు స్పష్టం చేశారు. పోరాటాలకు కేంద్రమైన వరంగల్ మహానగరాన్ని కాపాడుకోవడానికి మరోపోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. రెండు జిల్లాల్లోని వివిధ రంగాలకు చెందిన వారిని ఏకం చేసి ప్రస్తుత ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడమే కాకుండా రెండు జిల్లాల ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వివరిస్తామని తెలిపారు.

ఈ చర్చా గోష్ఠిలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, టీజేఎస్ నేత చిల్లా రాజేంద్రప్రసాద్, ప్రజా సంఘాల నేతలు కర్రా యాదవరెడ్డి, కోండ్ర నర్సింగరావు, సోమ రాంమూర్తి, కూనూరు రంజిత్‌గౌడ్,ఎండీ రాజ్‌మహ్మద్, ఐతం నగేష్, డాక్టర్ అశోక్‌రెడ్డి, రాచకొండ ప్రవీణ్‌కుమార్, నలిగంటిచంద్రమౌళి, దారం జనార్ధన్, డాక్టర్ గిరిజా రాణి, పల్లపు సమ్మయ్య, సారంపెల్లి వాసుదేవరెడ్డి, సోమిడి శ్రీనివాస్, బొట్ల చక్రపాణి, తాడిశెట్టి క్రాంతికుమార్, నున్న అప్పారావు, కేడెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

వరంగల్ క్రైం, ఆగస్టు 3: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన పూజారి సందీప్ అనే యువకుడిపై కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఈనెల 1వ తేదీన పెగడపల్లి డబ్బాల సమీపంలోని సుందరయ్యనగర్‌కు చెందిన పూజారి సందీప్ అతడి పక్క గృహంలో నివాసం ఉండే బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో యువకుడు ఈ సంఘటనకు పాల్పడ్డాడు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సందీప్‌ను అరెస్టు చేసి పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ రవిందర్ తెలిపారు.



WANTED TEACHERS
★ Wanted Teachers to Teach 1st to 5th. Eng, Maths. 6th to 9th Maths, Wardens, Cooks, AVS High School, DJS Ramaram, Warangal. Cell : 9848672108, 9848181976 AJW-5710

WANTED TEACHERS
★ To Teach 1st to 7th English and Social Studies, Sunrise Grammar High School, Shanthi Nagar, Warangal. Cont : 9849732566, 9963224527 AJW-188180

WANTED
★ To teach English & Hindi from 1st to 6th Class Teachers Wanted. Well Expe & English Fluency Must. RATNAM HIGH SCHOOL, Rangashaipet, Wgl. Cell : 9441412898 AJW-188396

WANTED
★ Wanted Teacher & Telecallers Math's to teach up to 8th Class. Part Time / Full Time / Residential. Salary : 10000/- Near KUC, HNK. Cont : 9849157056 AJW-188384

WANTED TEACHERS
★ To Teach Pre-Primary (Good at English) Substitute Teacher (Male / Female) Ayahs Avanthi High School, Beside : Zoo Park, hunter Road, HNK. Cell : 9666024024, 9666025025 AJW-27624

WANTED
★ Wanted Teachers Social Studies (HS) PET, Fluency in English is a must. Daffodils High School, Subedari, HNK. Cell : 9885850508 AJW-188390

JOBS / WANTED
★ RK INFRA STRUCTURE, DTCP-LAOUT & FARMLANDS, HANUMAKONDA లో పని చేయుటకు స్త్రీపురుషులు Agents / Tele Callers. వెంటనే కావలెను. సం.ప్రః 8019868773 AJW-5716

WANTED
★ షీ సెంటర్ HNKలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్-1 మహిళ అభ్యర్థి కావలెను. 10th PASS అయి జీతం రేటు కలదు. సెక్యూరిటీ గార్డ్‌గా గవర్నమెంట్ లేదా ఏదైనా సంస్థలో అర్హత పొందినవారు కావలెను. Email : syongo@gmail.com. Cont : 9948412093 AJW-199051

WANTED
★ Wanted MBBS Doctors, GNM and B.Sc Nursing Staff, Receptions, X-Ray Technicians, OT Technicians, Ward Boys for a Hospital at Hanumakonda. Cont : 9000282025, 9390672891, 8247478016 AJW-199006

WANTED
★ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 20k. Phone : 8977639662 / 8977639663 AJH-4211

WANTED
★ Wanted Incharge / Principal with Fluency in English and Maths, Social for 1st to 7th and Preprimary Teachers. Masster High School. Fort Warangal. Cell : 8790720106 AJW-188311

WANTED
★ Wanted Sales Executives for RUDRA SCIENTIFIC LAB INSTRUMENTS, Hanamkonda. Qlf : Degree/Diploma/10+2, Freshers or 1-2 Years Exp. Attractive Salary + Incentives. Contact : 6303871845, 9902945663. Email : rudrascientificlab@gmail.com AJW-188363

WANTED
★ ప్రముఖ ఆఫీసులలో పని చేయుటకు రిసెప్షనిస్టులు, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం : 8000 – 10000/–. సం.ప్రః 9440414616 AJW 199062

సెక్యూరిటీగార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12000–15000. సం.ప్రః 8688072125 AJW-199063

FLATS FOR SALE
★ వరంగల్ దేశాయిపేట రోడ్ సూర్యబార్ పక్కలేన్ ఏరికెలా నగర్ మెయిన్ రోడ్‌లో 3BHK కొత్త ఫ్లాట్స్ (1600/1800Sft) అమ్మకమునకు కలవు. సం.ప్రః +91 9848225151, What'sup No. +91 8519905644 AJW-17173

FLAT FOR SALE
★ 2 & 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No.II. Loan Facility Available. Cont : 7382332244, 7799320832 AJW-199055

FLAT FOR SALE
★ 3 BHK Flat for Sale East Facing 1445 Sft. in Prime Location fully furnished, Ground Floor, Balasamudram, Hanamkonda. Cont : 9849944273 AJW-199056

FLATS FOR SALE
★ 3BHK, 2676 Sft, Near DMart, Subedari Post Office, Hanamkonda & 2BHK, 1175 Sft, Police Colony, Basith Nagar, Hanamkonda. Contact : 8897221187 AJW-188367

PLOTS FOR SALE
★ 484 sq yard location Pensionpura, Thimmapur (H) near Navodaya school, Warangal Ph No.9912983198 AJM-12111

PLOT FOR SALE
★ హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ ప్రక్కన సాయిని గార్డెన్స్ దగ్గర లే అవుట్ ప్లాటు 605 గజాలు (66x83) LRS గజం : 35000/- West Face అమ్మబడును. Negotiable సం.ప్రః 8008528525 AJW-199054

PLOT FOR SALE
★ ఖాజీపేట, సిద్ధార్థనగర్‌లో ఇ.నెం. 1-1-939 గల 1500 చ॥గులు (West & North Face) ప్లాటు అమ్మబడును. సం.ప్రః 7702745430 AJW-188389

PLOTS FOR SALE
★ వేగంగా అభివృద్ధి చెందుతున్న బెంగుళూర్ హైవే-షాద్‌నగర్, బాలానగర్, టోల్‌గేట్ దగ్గర 150 ఎకరాల మెగా వెంచర్‌లో DTCP విత్ రెరా పర్మిషన్ కలిగిన ప్లాట్స్ గజం : 7000/- మాత్రమే. సం.ప్రః 8074634557 AJW-199058

PLOT FOR SALE
★ మామునూర్‌లో కూడా లే అవుట్ రెండు దిశలా దారులు నుండి మరియు జ్యోతిరావుపూలే ఆశ్రమ పాఠశాల ప్రక్క నుండి 800 మీటర్ల దూరంలో పెన్షన్‌పూరా దాంబర్ రోడ్డుపై సౌత్ ఫేసింగ్ 263 అమ్మకానికి కలదు. సెల్ : 9032111600. AJW-199001

PLOT FOR SALE
★ వడ్డేపల్లి చర్చి, ఫిల్టర్‌బెడ్ సర్వీస్ రోడ్ నుండి రైల్వే గేట్ దాటిన తర్వాత సర్వీస్ రోడ్ ఆనుకొని కుడివైపున 30 ఫీట్ల రోడ్డు కలదు. తూర్పు ఫేసింగ్ ప్లాట్ 200 గజాలు, (Full LRS కట్టిన ప్లాటు), సెల్ : 9849624814 AJW-188181

COMMERCIAL PLOTS FOR SALE
★ 230&416 Sq.Yds Commercial Plots at Arepally Main Road, 200(2)&400 Sq.Yds at Mettugutta in Madikonda, 500 Mt's from Hyd High Way for immediate Sale. Ph : 8374004227, 9700480658. W.App : 00971504441953 AJW-5719

LAND FOR SALE
★ ధర్మసాగర్ మండలం, బంజేరుపల్లి శివారులో సర్వేనెం. 63/C/2 లో 1 ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి అమ్మబడును. సం.ప్రః 9849359714, 6309306757 AJW-188360

HOUSE FOR SALE
★ House for Sale Near Papaiahpet Maszid, Beside Lane of Pulluri Paints. North-West Corner Blt. 122 Sq.Yards. Udayagiri Amitha. Cont : 9652655199, 9581340262 AJW-2319

HOUSE FOR SALE
★ హన్మకొండ హంటర్ రోడ్‌లోని టెంపుల్ ట్రీస్ విల్లాస్ దగ్గర G+3, 2100 Sft, 3BHK బిల్డింగ్ ఫ్లోర్ వైజ్‌గా అమ్మబడును. సం.ప్రః 9346402588 AJW-188429

3+2 స్కీం కలదు

కూడా లే అవుట్ ప్లాట్స్ అమ్మబడును
★ హన్మకొండకు అతి దగ్గరలో కూడా లే అవుట్ ప్లాట్స్ అమ్మబడును. కొనబడును. TR REAL ESTATE & PROPERTY SHOW ROOM, Thupakula Plaza, KU 100feet Road, HNK సం.ప్రః 9533398666 AJW-199064

HOUSE FOR SALE
★ వరంగల్లు, నర్సంపేట రోడ్, లేబర్ కాలనీ బస్టాండ్ సెంటర్ నందు 200 చ॥గజముల స్థలములో Reconstruction చేయబడిన Two Bedrooms గల House దాని ముందు నెలకు రూ.20,000/- ఇనకం గల మూడు షాపింగ్ షట్టర్లతో సహా అమ్మబడును. సం.ప్రః 9700563645 AJW-5717

ఇల్లు అమ్మబడును
★ వడ్డేపల్లి మసీదు దగ్గర గల షేక్ ఆరీఫ్ ఇల్లు నెం.2-8-229లో 106 చ॥గుల విస్తీర్ణం గలది అమ్మబడును. సెల్ : 9063697360, 00966510012135 Whatapp Number. AJW-188391

FOR SALE
★ Shope In Autonagar 45 Lakhs (Rs.9000/- Getting Rent). House in Kashibugga 45 Lakhs (Rs.6200/- Getting Rent) Cont : 9492199961 AJW 3112

LAND FOR SALE
★ భూపాలపల్లిలో 12 గుంటల వ్యవసాయ భూమి అమ్మబడును. సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్. 9912824104 AJW-199057

16500 Sq.Ft. TO-LET
★ 5500 చ॥గు సింగిల్ ఫ్లోర్, మొత్తం 16500 చ॥గుల 3 అంతస్తులు, హాస్పిటల్స్‌కు మరియు కమర్షియల్ బ్యాంక్‌లకు కిరాయికి ఇవ్వబడును. కాకతీయ యూనివర్సిటీ 1వ గేటు ఎదురుగా, హన్మకొండ. సం.ప్రః 9849385402 AJW-5722

TO-LET
★ Dw. Centre ములుగ్‌రోడ్లో Stn.Road లో MedPlus పక్కన 3+3 గదులు G+1 అద్దె కిరాయికి ఇవ్వబడును. Bank, Finance, Govt., Pvt. ఆఫీసులు, Any ShowRoom, Medical Shope, ట్రేడర్స్ Etc., సం.ప్రః 7702103341, 9553938599 AJW-5721

TO-LET
★ ఇ.నెం.6-2-295 హన్మకొండలోని కేర్ డయాబెటిక్ ప్రక్కన విజయ టాకీస్ ఎదురుగా మొదటి అంతస్తులో 1st Floor లో 2 BHK, 2nd Floor లో దుకాణమునకు కిరాయికి ఇవ్వబడును. సం.ప్రః 8523834828 AJW-199065

TO-LET
★ REC పెట్రోల్ పంప్ (ఆరా గార్డెన్ ఎదురుగా) మెయిన్ రోడ్‌లో 1780 చ॥గు విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు 3000 చ॥గు విస్తీర్ణంలో గల వర్క్‌షాప్ పూర్తి కవర్ షెడ్ తో టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ షోరూంలకు, బ్యాంకులకు, వ్యాపార సంస్థలకు కిరాయకు ఇవ్వబడును. సం.ప్రః 9704445770, 8897678810 AJW-188445

సాయి సేవా ట్రస్టు (వృద్ధాశ్రమము)
★ హన్మకొండ, వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత 10 సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తున్న మానవతా ట్రస్టు అందుబాటులో కలదు. సం.ప్రః 9848444090, 9110551507 AJW-188437

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

CHANGE OF NAME
★ I, KARUNAKAR REDDY EDLA (Old Name) H.No. 1-208/A, Mallampalli, Mulugu, T.G. have changed my name from KARUNAKAR REDDY EDLA TO KARUNAKAR REDDY ADLA (New name), S/o. MOHAN REDDY ADLA in all my Records. AJW-188395

CHANGE OF NAME
★ I, FASIUDDIN QUADRI SYED (Old Name) H.No. 25-8-152, Bapuji Nagar, Kazipet, Hanumakonda, T.G. have changed my name from FASIUDDIN QUADRI SYED TO SABER FASIUDDIN QUADRI SYED (New name), S/o. NAJIMUDDIN QUADRI SYED in all my Records. AJW-188395

CHANGE OF NAME
★ I, RAJESH PONNI (Old Name) H.No. 5-86, B.C. Colony, Ghanpur Station, Jangaon, T.G. have changed my name from RAJESH PONNI TO RAJESH PONNA (New name), S/o. MALLAIAH PONNA in all my Records. AJW-186395

బిల్డింగ్ పేయింటింగ్స్, వాటర్ ప్రూఫింగ్
★ బిల్డింగ్‌కి పెయింట్స్, పుట్టి, టెక్చర్, పాలిష్, రాయల్ ప్లే, క్లైనింగ్, స్టెన్సిల్ మరియు బిల్డింగ్ లీకేజ్, వాటర్ ప్రూఫింగ్ సమస్యలు టెక్నికల్ వర్కర్స్‌తో చేయబడును. సం.ప్రః 9959241616 AJW-188174

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455. AJW-199060

అంజనీ వాటర్ ప్రూఫింగ్
★ రూఫ్, స్లాబ్, బిల్డింగ్, సైడ్ గోడ, బాత్‌రూమ్, వాటర్ ట్యాంక్ లీకేజీలను అత్యాధునిక కెమికల్స్ టెక్నాలజీ ద్వారా అనుభవం గల టెక్నిషియన్స్‌తో 10 సం॥ గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్.9391324850 AJH-434

సిద్ధి వినాయక వాటర్ ప్రూఫింగ్
★ మీ ఇల్లు కారుతుందా! స్లాబ్ లీకేజీ, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ చెమ్మలు ఊడిపోతున్న బాత్‌రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం॥ గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర.9032541833 AJH-002651

గూడ్స్ వెహికిల్ అమ్మబడును
★ అశోక్ లే ల్యాండ్ పాట్నర్ గూడ్స్ క్యారియర్ BS4 2018 మోడల్ కంటెయినర్ బాడీ, మంచి కండీషన్ గల వెహికిల్ అమ్మబడును. సం.ప్రః 8142141234 AJW-199059

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013, 8978510273
వరంగల్ 9985406150, 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

(5వ పేజీ తరువాయి)

పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఉన్నతాధికారులతో కలిసి శనివారం ఎల్ఆర్ఎస్‌పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మునిసిపల్, గ్రామపంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి 61వేల దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడుతూ 3 దశల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు కమిటీలు రూపొందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను పూర్తి చేయాలి: కలెక్టర్

జనగామ రూరల్: మహిళా శక్తి పథకం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని, లేదంటే చర్యలు తప్పవని కలెక్టర్ రిజ్వాన్ బాషా హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్‌లో ఆయన మహిళా శక్తి పథకం లక్ష్యాల సాధనపై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి ఏపీఎం, డీపీఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి పథకాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని ఆర్థిక ప్రగతి సాధించేందుకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

బాధ్యత గల వారే సాయం చేస్తారు

(5వ పేజీ తరువాయి)

విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డితో పాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేద విద్యార్థుల బతుకులు మార్చేందుకు బడ్జెట్‌లో రూ. 22 వేల కోట్లు కేటాయించిందని అన్నారు. మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ బాధ్యుడు గంటా రవీందర్ ఈ ప్రాంత వాసి కావడం గర్వంగా ఉందన్నారు. దేశంలో మొదట సావిత్రిబాయి పూలే, జ్యోతిబాపూలేలు ఆడ బిడ్డలకు చదువు చెప్పడం ప్రారంభించారని గుర్తు చేశారు. వారి ఆలోచనలోంచి పుట్టిందే మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అని కొనియాడారు. గంటా రవీందర్ మారో మహాత్మా జ్యోతిబాపూలే అని కీర్తించారు. ప్రభుత్వ ప్రాఠశాలల్లో చదువుకొని విదేశాల్లో స్థిరపడిన వారి పేర్లను సేకరించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో పాఠశాలలను నిర్లక్ష్యం చేశారని అన్నారు. గ్రామాల్లో ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రతీ విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. అనంతరం మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో గత ఏడాది జిల్లా లోని కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన టెన్త్, ఇంటర్ విద్యార్థులను ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహాన్ని అంద చేశారు. కార్యక్రమంలో డీఈవో రాము, ప్రిన్సిపాల్ నవీన, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కస్తూర్బా పాఠశాలను పరిశీలించారు. భోజనంలో మెనూ పాటిస్తున్నారా? తాగు నీటి సమస్య ఉందా? అని ఆరా తీశారు.

న్యాయం కోసం మహిళ ధర్నా

తరిగొప్పుల, ఆగస్టు 3: రెండు నెలలు తనతో సహజీవనం చేసిన వ్యక్తి ఇప్పుడు నీ కులం వేరు.. నీతో కాపురం చేయలేనని మొహం చాటేస్తున్నాడని ఆరోపిస్తూ ఓ మహిళ ఆందోళనకు దిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. తరిగొప్పుల మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. మనస్పర్థల కారణంగా రెండు సంవత్సరాలుగా భర్త నుంచి దూరంగా తల్లిగారింట్లో ఉంటోంది. కాగా ఇదే మండలంలోని బంజరుపల్లి గ్రామానికి చెందిన గుండెకారి రాజలింగంకు గతంలో వివాహం కాగా మనస్పర్థల కారణంగా భార్యకు దూరంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి రెండు నెలల క్రితం దండలు మార్చుకుని సహజీవనం ప్రారంభించారు. కాగా, ఇటీవల సదరు యువకుడు "నీ కులం వేరు.. నా కులం వేరు.. నీతో కాపురం చెయ్యలేను" అని చెప్పడంతో సదరు మహిళ ఐదు రోజుల క్రితం తరిగొప్పుల పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. వారు స్పందించకపోవడంతో రెండు రోజుల క్రితం మండల కేంద్రంలోని ఓ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. పోలీసులు సదరు యువకుడిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. అయినప్పటికీ అతడి ప్రవర్తనలో మార్పు రాకపోగా గత గురువారం రాత్రి ఆమెపై చేయి చేసుకున్నాడు. దీంతో ఆమె శుక్రవారం ఉదయం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. అయినా ఫలితం లేకపోవడంతో శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ధర్నాకు దిగింది. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చి జనగామ సఖీ కేంద్రానికి తరలించారు. ఈ విషయమై స్థానిక ఎస్సై శ్వేతను వివరణ కోరగా సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి విచారణ చేపట్టినప్పటికీ కావాలనే రాద్ధాంతం చేస్తోందని అన్నారు.

ఇక నుంచి మండలకేంద్రంలో ప్రజావాణి

నర్మెట, ఆగస్టు 3: ఇక నుంచి ప్రతీ సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని తహసీల్దార్ ఎం. మహిపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ రైతులు తమ భూ సమస్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలన్నారు. తమ పరిధిలోని సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తామన్నారు. మిగిలిన వాటిని ఆర్డీవో కార్యాలయానికి బదిలీ చేస్తామని, ప్రజలు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాము కాటుతో బాలిక మృతి


గన్నోజు రుద్రాక్షి (ఫైల్)

రఘునాథపల్లి, ఆగస్టు 3: ఇంట్లో నిద్రిస్తున్న ఐదేళ్ల బాలికను పాము కాటు వేసింది. ఆస్పత్రికి తరలించే లోపే కన్నుమూసింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన గన్నోజు మధు-లాస్య దంపతుల కూతురు రుద్రాక్షి (5) శనివారం ఇంట్లో నిద్రిస్తుండగా పాము కాటు వేసింది. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. అప్పటిదాకా కళ్లముందు కదలాడిన చిన్నారి విగతజీవిగా పడి ఉండడంతో తల్లిదండ్రులు గుండెలు బాదుకున్నారు. కాగా, ఈ ఘటనపై తమకు సమాచారం అందలేదని ఎస్సై నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

జఫర్‌గడ్, ఆగస్టు 3: భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా మనస్తాపం చెంది ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, బాధిత కుటుంబీకులు తెలిపిన ప్రకారం.. జఫర్‌గడ్ మండలం గువ్వలగూడెంకు చెందిన నీరటి దేవేందర్(27)కు 2020లో వివాహమైంది. ఉన్న కొద్దిపాటి వ్యవసాయం, కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. అయితే శనివారం ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో దేవేందర్ క్షణికావేశానికి లోనై గదిలోకి వెళ్లి తలుపేసుకుని పురుగుల మందు తాగాడు. అతడి భార్య శిరీష కేకలు వేయగా.. చుట్టు పక్కల వారు వచ్చి తలుపులు విరగొట్టి లోపలికి వెళ్లి చూడగా దేవేందర్ పడిపోయి ఉన్నాడు. వెంటనే వర్ధన్నపేట ఆస్పత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. వీరికి ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఎస్సై రామ్‌చరణ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మార్పీఎస్, దళిత నేతల సంబరాలు

జఫర్‌గడ్, ఆగస్టు 3 : ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు మద్ధతుగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం జఫర్‌గఢ్ మండలం కూనూరులో ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ప్రధాన వీధుల గుండా డప్పుచప్పుళ్లతో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో ఇల్లందుల బాబు, శోభన్, యాకయ్య, ఎల్లయ్య, రాంబాబు, సంపత్, దాట్ల అశోక్, మాజీ సర్పంచ్ ఇల్లందుల కుమార్, శిరబోయిన శ్రీనివాస్, సాయిబాబు, మున్నా, పిన్ను తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కమిటీ ఎన్నిక



జనగామ రూరల్, ఆగస్టు 3: బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా బాల్నె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నేరెళ్ల రాజు, కేసోజు సమ్మయ్యచారి, ఎనుగుల రమేష్, ముషిగుంపుల ఉపేందర్, వంగ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులుగా ద్యావర రాజు, గుంటి అజయ్, కార్యదర్శులుగా జీల సతీష్, పొన్నల అంజి, మరికుక్కల ప్రశాంత్, కండ్లకోల ప్రవీణ్, చల్లా వినయ్‌కుమార్, కోశాధికారిగా గాడి వెంకటేశ్వర్లు, ప్రతినిధులుగా లక్ష్మణ్, రాజు, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

- వనమహోత్సవంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి


వెల్ది మోడల్ స్కూల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, ఆగస్టు 3: మొక్కలను విరివిగా నాటడంతో పాటు వాటిని సంరక్షించడం బాధ్యతగా గుర్తించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శనివారం ఆయన వెల్ది మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కడియం మాట్లాడారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయడానికి డైనింగ్ హాల్ ఏర్పాటుతో పాటు మెయిన్ రోడ్ నుంచి బాలికల హాస్టల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, స్కూల్‌లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చెట్ల పెంపకం అవశ్యకత గురించి వివరించిన విద్యార్థిని సుస్మితను అభినందించారు. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, డీఆర్డీవో మొగులప్ప, జనగామ ఆర్డీవో కొమురయ్య, అడిషనల్ డిఆర్డీవోలు చంద్రశేఖర్, శ్రీనివాస రావు, ఫారెస్టు రెంజ్ ఆఫీసర్ కొండల్ రెడ్డి, డిఎల్‌పీవో పార్థసారథి, తహసీల్దార్ యుగేందర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సాయిబాబా, మారపాక ఇందిర తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో 45 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

లింగాలఘణపురంలో చెక్కుల పంపిణీ..

లింగాలఘణపురం: మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రిలీఫ్ చెక్కులతో పాటుగా కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు దరఖాస్తు చేసుకున్న నాలుగు నుంచి ఆరు మాసాల్లోనే మంజూరు చేస్తామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి నవాబుపేట రిజర్వాయర్ వరకు అసంపూర్తిగా ఉన్న కెనాల్ లైనింగ్ పనులను పూర్తి చేసేందుకు రూ. 160 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, 15 రోజుల్లోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. అశ్వరావుపల్లి కుడికాల్వ నిర్మాణం పూర్తి చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జనగామ-జీడికల్ వయా కళ్లెం రోడ్డు నిర్మాణానికి పది రోజుల్లో నిధులు మంజూరవుతాయన్నారు. కోదూరు-చీటూరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కూడా త్వరలోనే పూర్తి చేస్తానని పేర్కొన్నారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, తహసిల్దార్ వినయలత, ఎంపీడీవో జలంధర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలుపూర్: మండలంలోని వెంకటాద్రిపేటలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నోముల రమేష్ (45) కుటుంబాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం పరామర్శించి రూ.10 వేలు తక్షణ సాయంగా అందజేశారు. ఆయన వెంట పొట్లపల్లి శ్రీధర్‌రావు, మామిడాల యాదవరెడ్డి, కందుల రఘుపతి, చల్లా రాజ మహేందర్ రెడ్డి, లింగారెడ్డి, ఎన్నకూస కుమార్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, గడ్డమీది సురేశ్, రంగు రమేష్, తదితరులు ఉన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని మీదికొండ గ్రామానికి చెందిన అలకుంట్ల అశ్విని అనారోగ్యంతో బాధ పడుతుండగా శస్త్ర చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం హన్మకొండలోని తన నివాసంలో రూ.1లక్ష ఎల్‌వోసీని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారి పట్ల అపర సంజీవనిలా ఎల్‌వోసీ నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి నాగరబోయిన శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట


దేవరుప్పులలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

దేవరుప్పుల, ఆగస్టు 3: పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం ఆమె నీర్మాల, సీతారాంపురం, కామారెడ్డిగూడెం, దేవరుప్పుల గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఆయా గ్రామాల్లో సీడీఎఫ్ నిధులు సుమారు రూ.30లక్షల వ్యయంతో సీసీరోడ్లు, మెటల్ రోడ్డు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, ఉప్పల సురేష్‌బాబు, రాంచెంద్రునాయక్, రెడ్డి రాజుల రమేష్, కాడబోయిన గణేష్, భూక్యా సజ్జన్, ఇన్నుల నాగరాజు, ఓడపెల్లి రవీందర్, పారుపెల్లి శ్రీనివాస్, భోనగిరి యాకస్వామి, దావెర అనిల్‌కుమార్, మానంపెల్లి సాత్విక్‌కుమార్, చింతల రవీందర్‌రెడ్డి, కాడబోయిన వెంకన్న, పులిగిళ్ల వెంకన్న, దుద్దుల పరుశరాములు, పులిపంపుల భాస్కర్, గంగారాజు, రవి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..

కొడకండ్ల: మండలంలోని పలుగ్రామాల్లో అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శంకుస్థాపన చేశారు. మొండ్రాయి ప్రభుత్వోన్నత పాఠశాలకు వెళ్ళి అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు శ్రావణి, మానస, అనిల్‌లను అభినందించారు. ఏడునూతులలో శ్రీ కంఠ మల్లేశ్వర దేవాలయానికి ప్రహరీ, మొడేలమ్మ గుడికి ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. హక్యా తండా ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన నల్లాలను ప్రారంభించి ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో 46 మందికి 11 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలలో పార్టీ నాయకులు డి.సురేష్‌నాయక్, రాపాక సత్యనారాయణ, అందె యాకయ్య, భిక్షపతి, రాజేష్ నాయక్, పి.మధుసూదన్, మసురం రవీందర్, అబ్దుల్లా, వెంగళరావు, బత్తుల వెంకన్న, కె.అమరేందర్‌రెడ్డి, రమేశ్, నాగరాజు. సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

పాలకుర్తి: ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శనివారం కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్థార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, పార్టీ నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, ఎంఆర్‌ఐ శరత్‌చంద్ర, రాకష్ ఉన్నారు. అనంతరం పాలకుర్తి, లక్ష్మీనాయణపురం గ్రామాల్లో పర్యటించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు.

అంతా రామమయం

లక్షా 21 వేల సార్లు రామనామం రాసిన మహిళ

జనగామ కల్చరల్, ఆగస్టు 3: జిల్లా కేంద్రానికి చెందిన వైష్ణవి అనే భక్తురాలు నోటుపుస్తకాల్లో ఒక లక్షా 21 వేల సార్లు రామ నామాన్ని రాసి స్థానిక గుండ్లగడ్డ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరాముని అనుగ్రహం కోసం రామ నామాన్ని రాశానన్నారు. రామ అనే రెండక్షరాలు ధర్మమార్గాన్ని సూచిస్తూ మోక్ష మార్గంలో పయనించేలా చేస్తాయన్నారు. ఆమె అందించిన పుస్తకాలను ప్రధానార్చకుడు సాంబమూర్తి రాముని పాదాల వద్ద పూజించి గుడిలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు.

మొక్కలు నాటిన యూత్ సభ్యులు

లింగాలఘణపురం, ఆగస్టు3: మండలంలోని మాణిక్యాపురంలో శనివారం స్థానిక సాయిరాం యూత్ సభ్యులు ప్రభుత్వ పాఠశాలకు ఇరువైపులా 50 కొబ్బరి మొక్కలను నాటారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటినట్లు యూత్ సభ్యులు తెలిపారు.

యూరియా కోసం రైతుల బారులు

పాలకుర్తి, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని రైతు సేవా సహకార పరపతి సంఘం ఎదుట శనివారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. పాలకుర్తి, దర్దెపల్లి, వావిలాల, కొండాపురం గ్రామాలకు చెందిన రైతులు సంఘం ఎదుట క్యూ కట్టారు. తర్వాత అధికారులు, సిబ్బంది వచ్చి క్యూలైన్‌లో ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొని యూరియా బస్తాలు ఇచ్చి పంపించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

రఘునాథపల్లి, ఆగస్టు 3: లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఉచిత డయాబెటీస్ శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 65 మందికి డయాబెటీస్ పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ మాట్లాడుతూ షుగర్ వ్యాధి ఉన్న వారు ఆహార నియమాలను పాటిస్తూ వ్యాయమం చేస్తే వ్యాధిని అదుపు చేయడం పెద్ద సమస్య కాదని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కందుల అనిల్‌కుమార్, కర్మికొండ ప్రదీప్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, శంకర్ రెడ్డి, లక్ష్మణ్, వేదకుమార్, త్రిసారెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి

జనగామ రూరల్, ఆగస్టు 3: బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం యువజన జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోపు బీసీ రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం బీసీ రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

బచ్చన్నపేట, ఆగస్టు 3: మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో కొలుగూరి రాంచంద్రయ్యకు రూ.58,500ల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో బైరగోని కనకయ్యగౌడ్, బియ్య లింగం, కొలుగూరి రాములు, నేరేళ్ల రాజయ్య, మ్యాక కిష్టయ్య, జేరిపోతుల రాజు, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డి నియామకం


పోలేపల్లి రంజిత్‌రెడ్డి

చిలుపూర్, ఆగస్టు 3: షూటింగ్ బాల్ చిలుపూర్ మండల కమిటీ అధ్యక్షుడిగా మల్కాపూర్‌కు చెందిన పోలేపల్లి రంజిత్‌రెడ్డి నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం జిల్లా చైర్మన్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో షూటింగ్ బాల్ క్రీడ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా మండల చైర్మన్‌గా ఊరడి సతీష్, ఉపాధ్యక్షునిగా అన్నెపు కుమార్, ప్రధాన కార్యదర్శిగా గోనెల అజయ్, కో సెక్రటరీగా ఉద్దెమారి హరీష్, కోశాధికారిగా బండారి రాజేష్‌తో పాటు, ఈసీ సభ్యులుగా కనకం రణదీప్, ఉదయ్‌కిరణ్, రాజు, శ్రీధర్‌లను నియమించారు.

'పారిశుధ్య పనులు చేపట్టాలి'

బచ్చన్నపేట, ఆగస్టు 3: గ్రామాల్లో ఈ నెల 5 నుంచి 9వరకు జీపీల ఆధ్వర్యంలో పారిశుధ్యం, అభివృద్ధి పనులను చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ వినోద్‌కుమార్ కోరారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా బచ్చన్నపేటలో డీఏవో వినోద్‌కుమార్, వీఎస్సార్ నగర్‌లో ఎంపీడీవో మల్లికార్జున్ పాల్గొన్నారు. పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం చూపితే చర్యలుంటాయన్నారు. తాగునీరు, ఇంకుడు గుంతలు, మొక్కలు నాటడం, రోడ్లపై గుంతలు పూడ్చటం చేపట్టాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలను శుభ్రపర్చాలన్నారు.

జనగామ బస్టాండ్‌లో చోరీ

జనగామ రూరల్, ఆగస్టు 3: జనగామ బస్టాండ్‌లో శనివారం చోరీ జరిగింది. జిల్లా కేంద్రంలోని బాణపురంనకు చెందిన బిట్ల ఉపేందర్ అనే వ్యక్తి హైదరాబాద్‌కు వెళ్లేందుకు జనగామ బస్టాండ్‌కు వచ్చాడు. అప్పటికే రద్దీ ఎక్కువగా ఉంది. తను బస్సు ఎక్కి టికెట్ తీసుకునేందుకు చూడగా జేబులో రూ.30,000 మాయం అయ్యాయి. దీంతో తను జనగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.

కూరగాయల మార్కెట్ లీజ్‌కు వేలం

జనగామ రూరల్, ఆగస్టు 3: జనగామ కూరగాయల మార్కెట్ లీజ్‌కు ఈ నెల 7న వేలం వేస్తున్నట్లు జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కూరగాయల మార్కెట్ లీజ్‌కు తీసుకోవడానికి ఆసక్తి గల వారు ఈనెల 6 తేదీ సాయంత్రం 4 గంటల వరకు జనగామ మున్సిపల్ కార్యాలయంలో రూ.15,000 చెల్లించి రశీదు తీసుకోవాలని, 7న సాయంత్రం 4 గంటలకు వేలం నిర్వహిస్తామని తెలిపారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి

జనగామ రూరల్, ఆగస్టు 3: పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని కోరుతూ సీపీఎం నాయకులు శనివారం జిల్లా కేంద్రంలో నెహ్రూ పార్కు వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోకు కనుకరెడ్డి మాట్లాడుతూ పాలస్తీనా దేశాన్ని ఆక్రమించేందుకు ఇజ్రాయిల్ అమెరికా అండతో యుద్ధం చేస్తోందని మండిపడ్డారు. వెంటనే యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలన్నారు. కార్యక్రమంలో బూడిద గోపి, మల్లయ్య, మీట్యా నాయక్, కళ్యాణం లింగం పాల్గొన్నారు.

'పశుమిత్రలను గుర్తించాలి'

జనగామ రూరల్, ఆగస్టు 3: పశుమిత్రలను ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి విజేందర్ ఆధ్వర్యంలో పశుమిత్రలు శనివారం జిల్లా పశుసంవర్ధక కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ పశువులకు వైద్యం చేస్తూ పశు సంవర్ధక శాఖకు మధ్య వారధిగా పని చేస్తున్న పశుమిత్రలను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు, పశుమిత్రలకు ఎలక్ట్రానిక్ బైక్‌లు, మాస్కులు, మందులతో కూడిన కిట్లు, ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సరళ, స్వరూప, సంధ్య, అనిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

'బస్ డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి'

పాలకుర్తి, ఆగస్టు 3 : ప్రైవేటు పాఠశాలల బస్ డ్రైవర్లు తగు జాగ్రత్తలు పాటించాలని సీఐ గట్ల మహేందర్‌రెడ్డి సూచించారు. శనివారం తన కార్యాలయంలో ప్రైవేటు పాఠశాలల యాజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూల్ పిల్లలను బస్‌ల్లో పాఠశాలలకు తీసుకు వచ్చేముందు, గ్రామాలకు తీసుకెళ్లిన తర్వాత కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. డ్రైవర్‌తో పాటు బస్‌లో అటెండర్ తప్పనిసరిగా ఉండాలని, బస్‌లను ఫిట్‌నెస్‌గా ఉండేలా చూసుకోవాలని, సరియైన పత్రాలు ఉండాలని, లేకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

డబ్బుల కోసం వృద్ధ దంపతుల విన్నపం

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 3: తమ బంధువుకు కొన్ని నెలల క్రితం ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరినా ఇవ్వకపోవడంతో బాధిత వృద్ధ దంపతులు గట్టు శ్రీహరి-కొమురమ్మ శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అదే సమయంలో స్టేషన్‌కు వచ్చిన డీసీపీ రాజమహేంద్రనాయక్‌కు వద్దకు వెళ్లి కాళ్లు మొక్కే ప్రయత్నం చేయగా డీసీపీ వారిని వారించి వారి సమస్యను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని పోలీసులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఐ రాజు వారితో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. దంపతుల బంధువైన గట్టు వినయ్‌కి కొన్ని నెలల క్రితం రూ.1లక్ష ఇవ్వగా తిరిగి ఇవ్వకపోవడంతో స్టేషన్‌కు వచ్చారని, ఈ మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

ఆదుకుంటామని అడ్రస్ లేకుండా పోయారు

- గత నెల 20న విద్యుదాఘాతానికి గురైన గంగు
- న్యాయం కోసం ఏడీ కార్యాలయం ఎదుట నిరసన


గాయపడిన గంగుతో నిరసన తెలుపుతున్న జిట్టెగూడెం గ్రామస్థులు

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 3: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన వ్యక్తికి న్యాయం చేయాలంటూ గ్రామస్థులు శనివారం ఏడీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘన్‌పూర్ మండలం జిట్టెగూడెం గ్రామ పరిధిలోని నారయణలొద్ది తండాకు చెందిన బానోతు గంగు గత నెల 20వ తేదీన పొలం గట్టు మీది నుంచి నడిచివెళ్లుతున్న క్రమంలో 11కేవీ విద్యుత్ వైర్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. అంతకు ముందే తీగలు కిందకు ఉన్నాయని లైన్‌మెన్ సురేందర్ రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ క్రాంతిలకు గ్రామస్థులు పలుమార్లు చెప్పినా పట్టించుకోలేదు. ఈ క్రమంలో గంగును హన్మకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించగా రూ.4లక్షల మేర ఖర్చయింది. వారం రోజుల క్రితం బాధితుడికి న్యాయం చేస్తామని చెప్పిన విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో శనివారం వారు ఆందోళనకు దిగారు. నిరుపేద కుటుంబానికి చెందిన గంగును అధికారులు ఆదుకోవాలని కోరారు. న్యాయం జరిగే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. చివరకు ఏడీ వంశీకృష్ణ బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్లక్ష్యం చేసిన సిబ్బంది ద్వారా న్యాయం జరిగేలా చేస్తానని హమీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. కార్యక్రమంలో బానోతు రవీందర్, తిరుపతి, జయపాల్, రవి, రమేష్, బాలు, బాబురావు, భీములు, స్వరూప, బుజ్జమ్మ, కమలమ్మ, నీరజ, శ్రీను పాల్గొన్నారు.

వరుణ్ తేజ్ కుటుంబానికి న్యాయం చేయాలి


ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘ నాయకులు, వరుణ్ తేజ్ కుటుంబ సభ్యులు

జనగామ రూరల్ ఆగస్టు 3: స్కూలు బస్సు కింద పడి మృతి చెందిన బాలుడు వరుణ్ తేజ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం విద్యార్థి సంఘ నాయకులు, కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం వరుణ్ తేజ్ కుటుంబ సభ్యులకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంతో పాటు వరుణ్ తేజ్ అక్క శ్రీనిత్యకు ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతున్నా ఆర్టీవో పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. జనగామ ఏసీపీ పార్థసారధి ఇరువురికి నచ్చజెప్పి పంపించారు. కార్యక్రమంలో పిట్టల సురేష్, బానోత్ ధర్మభిక్షం, వంగా ప్రణీత్‌రెడ్డి, తంగ కౌశిక్, వెంపటి అజయ్, తోట హృతిక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధిని గాలికి వదిలేసిన కడియం'

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 3: ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి కుటుంబాన్ని చక్కబెడుతున్నాడని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ విమర్శించారు. శనివారం డివిజన్ కేంద్రంలో నిర్వహించిన బీజేపీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలు గడుస్తున్నా లెదర్ పార్కు అభివృద్ధిపై దృష్టి సారించడంలేదని, ఘన్‌పూర్ మున్సిపాలిటీ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు.

'ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలి'

బచ్చన్నపేట, ఆగస్టు 3: రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా పట్టాదారు పాసుపుస్తకమున్న ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని, గోదావరి జలాలతో చెరువులు నింపాలని సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా పట్టాదారులందరికీ రుణమాఫీ చేస్తానని చెప్పి ప్రస్తుతం కొర్రీలు పెడుతూ తప్పించుకునే ప్రయత్నాలు చేయటం దారుణమన్నారు. కాళేశ్వరం వద్ద, దేవాదుల వద్ద వరద ఉధృతి పెద్ద ఎత్తున ఉన్న దృష్ట్యా, గోదావరి జలాలతో ఈ ప్రాంతంలోని చెరువులు, కుంటలు నింపాలన్నారు. జిల్లాలో సరైన వర్షపాతం లేకపోవటంతో బోర్లు వట్టిపోతున్నాయన్నారు. ఈ సీజన్‌లో జలాలు నింపకపోతే వర్షాకాలం ముగింపు దశలో పంటలు ఎండిపోతాయన్నారు. ఎండాకాలంలో సాగునీటికి తీవ్ర ఎద్దడి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు వేముల సాగర్‌గౌడ్, కొండి వెంకట్‌రెడ్డి, బొమ్మెన అంజనేయులుగౌడ్, గంధమాల నరేందర్, ఎండీ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

'పొట్టి శ్రీరాములు పేరు మారిస్తే ఊరుకోం'

జనగామ రూరల్, ఆగస్టు 3: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మారిస్తే ఊరుకునేది లేదని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు మహంకాళి హరిచ్చంద్ర గుప్త ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు ఆర్యవైశ్య సంఘ నాయకులు శనివారం జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరిచ్చంద్ర గుప్త మాట్లాడుతూ మద్రాస్ రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అవమానాలు చూడలేక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన పేరు మార్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నించడం సరైనదికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ ఆలోచనను మానుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పజ్జూరి గోపయ్య, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, జైన రమేష్, పెద్ది శశిధర్, బలిదె అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.